గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా వి	1 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

స్థాపన 1938 101983 వ్యవస్థాపకులు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd No. H. 92

సంపుటి 9 సంచిక: 161 • • హైదరాబాదు 2-7-1966 శనివారం • • 4 పేజీలు 7 పైసలు

రైల్వేల అభివృద్ధికి 690 మిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ జులై 1

వర్తమాన సంవత్సరంలో రైల్వేల అభివృద్ధి కార్యక్రమానికి 690 మిలియన్ డాలర్ల మేరకు భారత రైల్వే బోర్డు కేటాయించవలసి వస్తోంది. ఇందులో 116 మిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఉంటుంది. ఇటీవల అంతర్జాతీయ అభివృద్ధి సంఘం వారు భారత రైల్వేలకు 68 మిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేశారు. 1949 నుండి రైల్వేలకు 576.8 మిలియన్ డాలర్ల ఋణం ప్రపంచ బ్యాంకు నుండి లభించింది.

ముఖ్యమంత్రిని బలపరుస్తూ సంతకాల ఉద్యమం

అన్ని జిల్లాలలో ప్రారంభించబడే అవకాశం

హైదరాబాదు, జులై 1

కృష్ణాజిల్లా కాంగ్రెసు లెజిస్లేటర్ల సమావేశం గత రాత్రి ఇక్కడ జరిగింది. ఇందులో ముఖ్యమంత్రి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుడగు శ్రీబ్రహ్మానంద రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఒక మెమోరాండం సిద్ధం చేయబడినది.

కృష్ణా జిల్లా కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు ఈ సమావేశానికి ఈజిల్లా వారు మరియు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. రామారావు వస్తారు ఎక్సయిజ్ మద్య నిషేధ శాఖా మంత్రి ఎం. ఆర్. అప్పారావు హాజరు కాలేదు.

శ్రీ వి. జీ. రెడ్డి రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదని ఈ మెమొరాండములో ప్రస్తావించిన అంశాన్ని పరిచర్చ తరువాత తొలగించ బడింది. ఈ అంశాన్ని ప్రస్తావించడాన్ని డాక్టరు చక్రపాణిరావు గారితో కొత్తకేళ్ళర్లు వ్యతిరేకించారు. ఈ జిల్లా కాంగ్రెసు లెజిస్లేటర్లు సంతకాలు చేసినట్టి ఈ మెమొరాండం కాంగ్రెసు హైకమాండుకు ప్రధానికి పంపబడుతుంది. ఇదేవిధముగా రాష్ట్రములోని అన్ని జిల్లాల కాంగ్రెసు శాసన సభ్యులచే మెమొరాండాలు తయారుచేయబడు తాయని తెలుస్తున్నది. ఈ సమావేశములో కామినేని అప్పారావు శ్రీయుతులు వి. కమలకుమారి, వి. లక్ష్మణరావు, అప్పిరెడ్డి, జోసెఫ్, ఘటా కృష్ణపాల్గొన్నారు.

29 టన్నుల ఉపగ్రహ ప్రయోగానికి అమెరికా సన్నాహాలు

వాషింగ్టన్, జులై 1

అమెరికా బుధవారం వాసు కేప్ కెనెడి (ఫ్లారిడా) నుంచి 29 టన్నుల బరువుగల భారీ ఉపగ్రహాన్ని ప్రయోగించాలనుకుంది. ఇంత బరువుగల ఉపగ్రహాన్ని అమెరికా ఇంతవరకు ప్రయోగించలేదు.

వాటర్ అపోలో రెండవ అంతరాశాట్ (వాటర్ 1) ఎలా పని చేస్తుందో ఈ ఉపగ్రహం వివరిస్తుంది. 1970లోగా అమెరికా చంద్రకయాత్రకు ముగ్గురు అమెరికన్ వ్యోమగాములను పంపే కార్యక్రమంలో ఉపయోగించే భారీ రాకెట్ వాటర్.5 ను మరింత వృద్ధిపరచి దీని తయారు చేశారు. భూ ప్రదక్షిణ సమయంలో ప్రతి ఉపగ్రహ ఇంధనం ఎలా పని చేస్తోంది ఈ ప్రయోగంలో పరిశీలిస్తారు. జాతీయ విమాన వ్యోమనౌక పరిపాలనా సంస్థ (నాసా) ప్రకటించింది.

ఈ పరిశీలన నిమిత్తము రెండవ అంతరాశాట్ మూడు నాలుగు ప్రదక్షిణలు చేస్తుంది. రెండవ అంతరాశాట్ భూ ప్రదక్షిణ కక్ష్యలో ప్రవేశించిన తరువాత అందులో సుమారు పది టన్నుల ద్రవపదార్థం ఇంధనం ఉంటుంది.

ఈ ప్రయోగం ద్వారా గాలిలోకి సమాచారం పంపడంలో యాత్రకు పంపే అపోలో వ్యోమనౌకకు మాత్రమే కాకుండా మొత్తం వ్యోమనౌకల అభివృద్ధి కార్యక్రమానికి కూడా పనికి వస్తుంది. వాటర్ రాకెట్లలో ఉపయోగించే మామూలు కిరోసిన్ ఇంధనం కంటే ఉదజని ఇంధనం 40 శాతం అధికంగా శక్తిమంతమైనట్టిది.

అంతా సవ్యంగా జరిగినట్లయితే ఈ ఉపగ్రహం తెల్లవారు జామున భూమికి 118 మైళ్ళ ఎత్తున ప్రయోగానంతరం తీసు విధిపాటుకు భూ ప్రదక్షిణ కక్ష్యలో ప్రవేశిస్తుంది ఈ ఉపగ్రహం గ్రాండ్ కానరీ, యాంటిగ్వా, కెరిబియన్ ఎక్స్‌టెన్డెడ్, హిందూ మహాసముద్రంలోని తహితి, ఆస్ట్రేలియాలోని కేన్బెరాల్, పసిఫిక్ సముద్రంలోని వాటర్ ఐలెండ్, మెల్బోర్న్ మరియు సూయస్, అమెరికాలోగల భూతలకేంద్రాలకు శాస్త్ర సమాచారం ప్రసారం చేస్తుంది. ఈ ఉపగ్రహంలోని కెమెరాలు ఫొటోలుతీసి కెమెరా, కేర్ల్వాన్, అమెరికాలోని భూతల కేంద్రాలకు పంపుతాయి రాకెట్‌మీద అమర్చిఉన్న రెండు సినీ కెమెరాలు ప్రయోగపు మలి భాగాన్ని ఫొటో తీస్తాయి. తరువాత ఈ కెమెరాలు పారాషూట్ ద్వారా కిందికి దిగుతాయి. విమానదళం వారు వీటిని పట్టుకొంటారు.

పెకింగు రేడియోచే హిందీ ప్రసారాల సంఖ్య హెచ్చింపు

న్యూఢిల్లీ, జులై 1

చైనా రేడియో, భారతదేశ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేసింది. హిందీ భాషలో ప్రసారాల సంఖ్యను పెంచింది. పెకింగు రేడియో హిందీ ప్రసారాలను యిప్పుడు వారానికి 21 గంటలు చేయబోయింది.

1959 మార్చి 1వ తేదీన హిందీలో ప్రసారాలను ప్రవేశపెట్టినప్పుడు, వారానికి ఏడు గంటలు మాత్రము మాత్రమే ప్రసారము చేసేది. 1963 జూలైలో ఆ ప్రసారాలను 4 గంటలకు పెంచారు. పెకింగు రేడియో హిందీ కార్యక్రమాలను లాహోరేడియో తిరిగి ప్రసారము చేస్తున్నది. ఇప్పటి వరకూలాహోరేడియో పెకింగు రేడియో ప్రసారాలను రికార్డు చేసేది.

కరెన్సీ నోట్లకు బదులు కంకరరాళ్ళు

అనంతపురం, జులై 1

ఒక్కొక్కదానిలో రు. 10 వేల విలువచేసే కరెన్సీ నోట్లు ఉంచిన పార్సిళ్లు రెండు ఇక్కడి నుండి మద్రాసుకు పంపగా వాటిని విప్పిచూడి వరకు నోట్ల బదులు రాళ్ళు ఉన్నాయని ఇక్కడి బ్యాంకు పనివారు చెప్పిన పిర్యాదును పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

అధికధరలకు నిరసనగా పర్యదర్శన

జనగామలో

(మా విలేఖరి)

జనగాము, జులై 1

ఇటీవల 19 వ వార్డు యువజన సంఘ ఆధ్వర్యాన అధిక ధరలకు వ్యతిరేకంగాను, ప్రజలకు నిత్యావసర, కిరసనాయిలు, అనే జీవనావర వస్తువులు పరిమితుల ధరలకు దొరకనందులకు నిరసన ప్రదర్శనలు జరిగినాయి.

జనగాము పట్టణములో దాదాపు 25 వేల జనాభా గల ఈ పట్టణములో నిత్యావసర, కిరసనాయిలు దొరకనందున ప్రజలు చిరాకులో యుండవలసివస్తుంది. జనగాము సివిల్ సప్లయి అధికారులు వర్తకులకు సరియైన ధరలకు నిత్యావసర, కిరసనాయిలు మొదలయిన వస్తువులను ప్రజలకు అందచేయాలని అధికారులు వర్తకులకు ఉద్బోధించినగాని వారు యథావిధిగానే బ్లాక్ మార్కెటీ నడుపుచున్నారు. కిలో సూనె 5-50 నుండి 5.25 పైసల ధరలు మొదలగు జీవనావర వస్తువుల ధరలు రోజు రోజుకు చుక్కలంటుచున్నవి. ప్రభుత్వం అధికారులు ఈ అధిక ధరలను అదుపులో పెట్టాలని నిత్యావసర కిరసనాయిలు సరియైనధరలనదుపాయాలు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



విశాఖపట్టణం విమానాశ్రయంలో గత నెల 25న దిగినప్పుడు ప్రధాని శ్రీమతి గాంధి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సాంస్కృతిక వ్యవహారాలమంత్రి పి. వి. జి. రాజు ఇతరులు ఫోటో దిగారు.

5వ ఉక్కుకర్మాగారం

విశాఖలోనే నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ అభ్యర్థన

శాసనసభలో అధికార తీర్మానము

హైదరాబాదు, జులై 1

నాలుగో పంచవర్షీయ కాలంలో విశాఖపట్నంలో నేరవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పి ఆంగ్లో అమెరికను కన్సోర్షియం కేంద్ర ప్రభుత్వం మన్నించాలని నేడు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవముగా తీర్మానం ద్వారా అభ్యర్థించారు.

మిశ్రవాద కమ్యూనిస్టు సభ్యుడు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానానికి బదులుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో నేడు ఉక్కుఫ్యాక్టరీ విషయమై ఒక అధికార తీర్మానం ప్రవేశపెట్టారు.

విశాఖపట్నంలో 5వ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే అంశాన్ని మరో కమిటీకి లేక కమిషన్‌కు నివేదించకుండా కన్సార్షియమ్ సిఫార్సు ననుసరించి అసలు యావములో ఉక్కు కర్మాగారాన్ని విశాఖలోనే నెలకొల్పాలని ఈ తీర్మానం పార్థిస్తున్నది.

ఈ తీర్మానానికి మిశ్రవాద కమ్యూనిస్టులు ప్రతిపాదించిన సవరణ మముఖ్యమంత్రి సూచనపై ఉపసంహరించుకున్నారు. కేంద్ర ఉక్కు ఫ్యాక్టరీని ఇనుపఖనిప్రదేశములో రాష్ట్ర ప్రజలు ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తుందని తీర్మానం ఉద్దేశించినది.

ఈ తీర్మానం రాష్ట్ర ప్రజల ఏకైక అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నదని, ఈ తీర్మానాన్ని ప్రధానికి, కేంద్ర ప్రణాళికా సంఘానికి స్పీకర్ పంపించగలరని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రజాందోళన లేనిచో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం త్వరగా తీసుకోదని, ఒక నెల రోజులలోగా కేంద్రం ఎలాంటి నిర్ణయం చేయనిపక్షములో శాసనసభ సమావేశాన్ని తిరిగి వివిధంచాలని శ్రీ యస్. ప్రసాదరావు సూచించారు.

ఆకరుచాత ఈ తీర్మానంపై జరిగిన చర్చలో సభ్యులు ఉక్కుకర్మాగారాన్ని ముక్కలు చేసి విశాఖలో స్థాపించే ప్రతిపాదనను ప్రత్యేకముగా వ్యతిరేకించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (నేషనల్ డెమోక్రాటిక్) మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని సాధించడానికి ముఖ్యమంత్రి అఖిలపక్ష ఉద్యమానికి నాయకత్వం వహించాలని కోరారు.

శ్రీ గౌతు లచ్చన్న (స్వతంత్ర) ఉక్కుఫ్యాక్టరీ కోసం రాష్ట్ర ప్రజలు అధికారాన్ని వ్యక్తం చేయడానికి ఒక "డిమాండు చార్టు" తరపాలని సూచించారు. శ్రీ నాదిమిల్లా గోపాలకృష్ణయ్య (ఇండి) ప్రసంగిస్తూ కేంద్రం తీర్మానాలకు ఆమోదం తెలుపకపోతే, ఆంధ్ర ప్రజలు నిద్రలేచి సింహాలా మారి తిరిగి కంట్రోలు చేయడం కష్టతరం కాగలదని హెచ్చరించారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (యస్. యస్. పి) మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం సమస్యపై రాష్ట్ర మంత్రులు ఆంధ్ర పార్లమెంటు సభ్యులు రాజీనామా ఇవ్వాలని సూచించారు

త్రిభాషా సూత్రంలో మార్పులు

కొత్తఢిల్లీ, జులై 2

విద్యా శోధన లో త్రిభాషా సూత్రాన్ని ఈవిధంగా మార్చాలని విద్యాకమిషన్ సూచించింది:

(1) మాతృ భాష గాని లేక ప్రాంతీయ భాష.

(2) దేశ అధికార భాష, లేక ఉపభాష (ఇంగ్లీషు లేక హిందీ).

(3) భారతీయ ఆధునాతన భాష లేక యూరపు భాషలలో ఒకటి. వీటిలో మరి పైన ఉదహరించిన 1, లేక 2 అంశములకంటే రాకూడదు.

దేశవ్యాపకంగా హిందీ భాషాస్వీకరణాన్ని ప్రోత్సహించాలి ఈసందర్భములోఎవరినీ బలవంతం చేయకూడదు

విద్యా కమిషన్ సూచించిన త్రిభాషా సూత్రములో కొన్ని రాజకీయ పేచీలు రావటానికి వీలున్నదని విద్యామంత్రి శ్రీ దాగ్లా అన్నారు.

ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకమైన సూచనలను కూడా కమిషన్ చేసినదని చెబుతూ, బాల్గవ ప్రధాని శాస్త్రిలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విద్యామంత్రి ఉదహరించారు.

మర్కాపూరు సలక పరిశ్రమకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, జులై 1

మర్కాపూర్‌లోని సలక పరిశ్రమకు 20 యూనిట్లకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలసినదిగా ఆదేశపురంలోని సూరారెడ్డి గు ఇంజినీర్ (ఎలక్ట్రికల్)కు ఆదేశాలు పంపబడినవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర శాసనసభకు తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ కెమిస్టుల డ్రగ్గిస్టుల సభలు

హైదరాబాద్, జులై 1

జులై 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఇండియా బజారులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్ర ప్రదేశ్ కెమిస్టులు డ్రగ్గిస్టుల సంఘము 20వ వార్షికోత్సవం జరుగుతుంది.

రోడు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వి. బి. రాజు ఈ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తారు. ఆరోగ్య శాఖ కార్యదర్శి కె. బి. లాల్ అధ్యక్షత వహిస్తాడు. రాష్ట్రపు అన్ని ప్రాంతాల నుండి దాదాపు రెండు వందల డెలిగేట్లు ఈ సభకు హాజరవుతారు.

కందుకూరులో ఆర్ట్సు సైన్సు కళాశాల

తెరువడానికి ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, జులై 1

నెల్లూరు జిల్లా కందుకూరులో ఈ విద్యాసంవత్సరం నుండి ఆర్ట్సు సైన్సు కళాశాల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. తొలుత ఆర్ట్సు సైన్సు సబ్జెక్టులతో పి.యు.సి. తరగతులు 800 విద్యార్థులతో ప్రారంభించవలసి వస్తుంది. ఈ కళాశాలలో గణిత, భౌతిక శాస్త్రాలు, కెమిస్ట్రీ, బాటనీ, జంతుశాస్త్రం, హిస్టరీ, ఎకనామిక్సు తెలుగు ఇంగ్లీషు తెలుగులో బోధించబడుతాయి

శ్రీవేమన ఆంధ్రభాషా నిలయములో ధ్యానపాట ఆవిష్కరణసభ

హైదరాబాదు, జులై 1

నాంపల్లి వద్దనున్న శ్రీవేమన ఆంధ్రభాషా నిలయములో ఆదివారం జులై 3వ సాయంత్రము 5 గంటలకు పి. వి. పి. అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన ధ్యానపాట ఆవిష్కరణసభ జరుగనున్నది.

పద్మభూషణ మాడపాటి హనుమంతరావు, శ్రీ కూచి నరసింహం, శ్రీ కూచి నరసింహం, శ్రీ కూచి నరసింహం

చేదే చూడ

నవరాత్రి

రీగల్ - సైదాబాదు
ఆటలు: 3-00, 6-30, 9-30

18వ మహత్తర వారం
ప్రణయం ఏ మైనప్పుడు యవకుల హృదయాలు తెలిపే చిత్రం.
శ్రీ ప్రొడక్షన్స్
దిల్ దియా దర్ద్ లియా
(ఈస్టమన్ కలర్)

శ్రీ దిలీప్ కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సజ్జన్, జానీవాకర్.
దర్శకుడు: ఎ.ఆర్. కార్దార్ సంగీతం: నౌషాద్
నౌరంగ్ - హైదరాబాద్
ఆటలు: 3-45, 6-00, 9-30
మరియు ప్రకాష్ - గుల్బర్గా
విజయ రిలీజ్

6వ సంయుక్త వారం
వినోదంద్వారా ఉత్తమ సందేశాన్నిచ్చే కుటుంబగాథా చిత్రం.
దారుచిత్రా సమర్పించు
మమత
(ఈస్టమన్ కలర్)

శ్రీ అశోక్ కుమార్, ధర్మేంద్ర, మధుబాలా సేన్, బాలీపాడ చక్రవర్తి.
దర్శకత్వం: అనిల్ సేన్ సంగీతం: రోషన్
జమీ అంద్ - హైదరాబాద్
ఆటలు 2-30, 6-00, 9-30
మినర్వా - సికింద్రాబాద్
ఆటలు: 3-15 6-15, 9-30
ఆటల సమయాలలో ఉన్నత రెండు తెరలకు అడ్వాన్సు బుకింగ్
మరి లిబర్టీ అలంకార్ వాంటెడ్ లాహోర్ త్వరలో
ప్రొడియూసర్ కాంబైన్స్
అశోక్ దేశాయ్ అండ్ కం. రిలీజ్

సాంద్రమాస పరాభవ సం॥
ఆషాఢ శుద్ధ పూర్ణిమ
రా 1-6 మూల పా 6 1
సాయ 4-8 మొ: 6-1 వరకు
పునః తెల 4-12 నుంచి
వ్యాస పూర్ణిమ
(శ్రీవిశ్వావసుశకము: 11-4-1888)
2-7-1966 శనివారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. తు[illegible]

1966 జూలై 2 శనివారం

అకాశాన్నంటుతున్న ధరలు

ధరల పెరగుదల క్రమక్రమంగా సాగుతున్న రోజులలో పై రూపాయి విలువ తగ్గింపువచ్చి పడింది పులుమీద పుట్రలా.

ఇంకేం, అధిక లాభార్జనా పరులూ, దొంగవ్యాపారులూ, దొంగడబ్బు దాచుకొన్న వారూ విజృంభించారు.

కొన్ని సరుకుల ధరలు అకాశాన్నంటితే, మరికొన్ని సరుకులు అదృశ్యమై చీటి బజారుబట్టాయి.

రూపాయి మారకం విలువ తగ్గింపు ప్రకటించిన తర్వాత దేశంలో ధరలు పెరిగే ప్రమాదము ఉన్నదని గ్రహించి కూడా ప్రభుత్వం తీసికొన్న తక్షణ చర్యలేమిటి?

అకాశవాణిలో మాత్రం మార్కెట్టు ధరలు ప్రకటిస్తున్నారు. అందువల్ల ధరలు అదుపులోనికి వస్తాయా? వినియోగదారులకి ధరలు తెలియక పోవటంచేత అవి మార్కెట్‌లో పెరగటం లేదు. అకాశవాణి ప్రకటించింది కనుక ఆ ధరలకే వర్తకులు సరుకులమ్మాలన్న నియమంమాత్రం ఎక్కడుంది?

ఈమధ్య ఒక వినియోగదారు తన అనుభవాన్ని వివరించాడు. అకాశవాణి ధరలకంటె మీ ధరలు అధికంగా ఉన్నాయని వీరంటే, "పోయి అకాశవాణి ద్దే శానమన్నాడట వర్తకుడు!

ఈ నినికిమాలిన చర్యతప్పనిసరిగా ప్రభుత్వం, తీసికొన్న తక్షణ చర్య శూన్యం. ఐదుగురు పంచవర్ష ప్రణాళికల కలవాటుపడిన మన ప్రభువులకు కాల్పనిక చర్యలను తీసికోవాలన్న ఆలోచన రాకపోయినా ఆశ్చర్యపడనవసరంలేదు.

కేంద్రంలో కంట్రోలు కేంద్రం, దానికి కొన్ని అనుబంధ యంత్రాలను సృష్టిస్తామని అహోరాత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈమధ్యనే ప్రకటించారు. పెద్ద యెత్తున సహకార రంగాన్ని వ్యాపార రంగంలో దింపుతామన్నారు. దిగితేగాని లోతు తెలియదటా. వీరు దిగిన తర్వాత వాటి లోతులు చూడవచ్చు.

కాని ప్రస్తుతానికి ధరలు మాత్రం అదుపులోనికి రాలేదు. అధిక ధరల జర్దినెమ్మకు కూడా ఇవి భయపడినట్లు లేదు. లేకపోతే విదేశ మారక ద్రవ్యం అవసరం లేకుండా మన రాష్ట్రంలోనే పెరిగిన గోంగూర సామాన్యుని కొనుగోలు శక్తికిమించి పెరుగగలదా?

సామాన్య మానవుడు కూరకు నోచుకోకవాడేది కాలం జూన్ మాసాంతంలో కిలోటాలు మిరపకాయ ధర 4 5 రూపాయలుండేది ఇపుడది 40వ-40 రూపాయలకు పెరిగింది. రు 19-20 ఉన్న ఉల్లిపాయలు రు 30-36 కు, రు 140. 150ఉన్న ఎల్లిపాయలు 200-240 కు పెరిగాయి. 73 రూపాయలున్న కందులు రు 105, 124 ఉన్న శనగలు రు 181 కు పెరిగాయి. ఇలాగే వంటనూనెలూ, తినూనె పెరిగాయి పోటీ!

పనిబిడ్డలకు వాడే దక్షాపలు, పోలికున్నవంటివి మటుమాయమైనాయి మార్కెట్ నుండి.

విలాసవస్తువులు ముఖ్యంగా విదేశీ దిగుమతులు, విదేశాల నుండి దిగుమతైన సరాంతో తయారైన వస్తువులూ విరివిగా పెరిగాయి. ధనికులు వీటిని అధికంగా వాడతారు కనుక సామాన్యుడు అంతగా బాధపడడు. కాని పెరుగుదల అన్నది మార్కెట్‌లోవుంటే, సహకారపరమైన మిగిలినవాటి ధరలు పెరిగే అవకాశంఉన్నది.

పరిశ్రమల యాజమానులు తమ దేశభక్తిని ప్రదర్శిస్తామని ప్రభుత్వానికి వాగ్దానం చేశారు. "తక్షణమే మా ఉత్పత్తుల ధరలు పెంచం" అన్నారు. కొంతకాలం తర్వాత ధరలను పెంచం అని చెప్పలేదు కనుక తర్వాత పెంచినందువల్ల వారి "దేశభక్తి" దెబ్బతినదు.

తమ "దేశభక్తిని" ప్రదర్శించానికి వెల్లడించాలన్న తహతూహలంతో వీరు "మా ఉత్పత్తుల ధరలు పెరుగలేదు; మా సరుకులకు అదనపు సొమ్ము చెల్లించకండి" అని కొన్ని పరిశ్రమల వారు ప్రకటనలు చేశారు వీరు తమ సరుకుల లిస్టు ప్రకటనలో ఇచ్చినా, వాటికి చెల్లించవలసిన ధరయెంతో వివరించకుండా జాగ్రత్తపడ్డారు.

మరో కంపెనీవారు తమ ఉత్పత్తులకు వినియోగదారులు చెల్లించవలసిన ధరలను ప్రకటించారు. ఆ ధరలపైనే సెల్సుటాక్సు, ఎక్సైజ్ అదనముగా చెల్లించాలా లేక అన్ని పన్నులతో కలిపి, అసరుకు ధరఅంతా అన్న విషయాన్ని స్పష్టంగా ప్రకటించలేదు.

ఉత్పత్తిదారులు పెద్ద పెద్ద అకరాలతో పెద్ద పత్రికలలో ప్రకటనలుచేసి, దేశానికి తమ దేశభక్తిని ప్రచారం చేసినా రేకాని వాటివల్ల వినియోగదారునకు మాత్రం ఉపయోగంలేదు. సరుకు ధరలు ప్రకటించకపోవటముచేత వాటి ధర ఎంతో వినియోగదారుకు తెలియదు; అందుచేత వర్తకులు చెప్పిన ధరను నమ్మకతప్పదు వస్తువుల ధరలు తెలిసినా, పన్ను అదనముగా చెల్లించవలసి దీ, లేక పన్నులకలుపుకొనే ధరలు అలా వున్నది వినియోగదారుకు తెలియదు. కనుక వ్యాపారస్తులు ఉత్పత్తిదారులు నిర్ణయించిన ధరలకంటే అధిక సొమ్ము రాబట్టుకొనే అవకాశం ఉన్నది. కొందరలా చేస్తున్నటులకూడా తెలియవస్తున్నది.

కనుక ఇట్టి అస్పష్టతకు తావులేకుండా ఉత్పత్తిదారులు, తమ ఉత్పత్తులపై విపరంగా వాటిధరలూ వాటిపై స్థానిక పన్నులను అధికంగా చెల్లించవలసినదీలేంది స్పష్టంగా ముద్రించేటు ప్రభుత్వం తగిన చర్యలు తీసికోవాలి.

విదేశీ దిగుమతులతోనూ, విదేశీమారకద్రవ్యంతోనూ పని లేని కూరగాయలు, పాలు, గుడ్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అధిక ధరల జర్దినెమ్మకింద అధిక లాభాలు తీయజూచేవారిపై ప్రభుత్వము తీవ్రమైన చర్యలు తీసికొనకపోయినట్లయితే ధరలు మాత్రం అదుపులోకి రావు. అందుచేత ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం సిద్ధాకిణ్యంగా వ్యవహరించాలి

పైకి మేము ధరలు పెచలేదంటూ ఉత్పత్తుల సైజును తగ్గించేవారిని, ప్యాకింగ్ సైజును తగ్గించకుండా లోపలి సరుకు పరిమాణాన్ని తగ్గించేవారినీ, కనిపెట్టివుండి, వీరి అధిక లాభాపేక్షకు అవకాశం పడ్డించాలి.

తీవ్రమైన చర్యలకు ప్రభుత్వం పూనుకోకపోతే పెద్దయెత్తున సహకార రంగం నిత్యజీవితావసర సరుకుల వ్యాపారంలో దిగినా సత్ఫలితాలు మాత్రం కలుగవు. మంత్రాలకు చింతకాయలు రాలవన్న సామెత సుగుర్తుచేసుకోవటం మంచిది.

జూన్ 24న భారత ప్రధాని శ్రీమతి ఇందిరకు విశాఖపట్నములో ప్రజలు ఘనస్వాగతము ఇచ్చారు.

ఫ్రాన్సు అధ్యక్షుని సమక్షంలో సోవియటు అణుయుద్ధప్రదర్శనం

ఫ్రాన్సు ఉపగ్రహాన్ని ప్రయోగించుటకు సోవియట్ అంగీకారం: వియత్నాం శాంతిని కోరుతూ సంయుక్త ప్రకటన విడుదల

మాస్కో, జూలై 1

రష్యా వాయకులు, తమ దేశంలో పర్యటిస్తున్న ఫ్రాన్సు అధ్యక్షునికి అణు యుద్ధ విన్యాసాలను ప్రదర్శించి చూపారు.

పైనికి దుస్తులలో వేదికమీద నిలుచుండి విన్యాసాన్నిడీగాల్ చూచారు కాంబుల పేలుడు, వ్యయం చోదక అస్త్రాల గమనము, టాంకులు, సాయుధ శకటాల పాత్రను వీరు పరిశీలించారు.

ఈ విన్యాసాలలో పదివేల మంది సైనికులు పాల్గొన్నారు.

విదేశీ తోడ్పాటు ఆగితే వియత్నాంలో శాంతి ఏర్పడుతుందని సోవియట్, ఫ్రాన్సులు ప్రకటించాయి.

సోవియట్; యూనియన్ లో ప్రాన్సు అధ్యక్షుని పన్నెండు రోజుల అధికార పర్యటన తర్వాత విడుదలైన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని పేర్కొన్నారు.

వియత్నాంలో 1954 జనీవా ఒప్పందాన్ని అమలు జరుగుతున్న తీరును సమీక్షించవలసిన అవసరం ఏర్పడినట్లయితే ఫ్రాన్సు అధ్యక్షుడు ఇచ్చిన సలహాను పరిశీలించి తగిన చర్యలు తీసికొనుటకు ఉభయపక్షాలూ అంగీకరించాయి

రష్యా, ఫ్రాన్సుదేశాలు సంప్రదింపుల కొనసాగించదలచినట్లు సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

పారిస్ - మాస్కోలమధ్య "హాట్ లైన్" వార్తాప్రసార సౌకర్యం ఏర్పాటుకు ఉభయపక్షాలూ అంగీకరించాయి

రష్యా, ఫ్రాన్సుదేశాలు సంప్రదింపుల కొనసాగించదలచినట్లు సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

ఉస్మానియా బి.యస్సీ. పార్టు-2 (వోల్డు) (ప్రీ-యం. యస్సీ ఆస్థానమీ)

3050 51 52 53 54 అస్థానమిలో మాత్రమే కృతార్థులైనారు.

బి. ఇ. 4/5 మైనింగ్

2427 28 32 33 34 36 38.

ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు పరీక్ష పూర్తిచేశారు.

2448 44 45 46

బి. ఇ. 5/5 సివిల్

2481 యస్. విశ్వేశ్వర రావు డిస్టింక్షన్‌లో ప్రథమ శ్రేణిలో ప్యాసయ్యారు.

ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ప్రథమ శ్రేణి
2485 జి. మోహన్ రావు
2479 మహ్మద్ మోయిజ్
2478 ఇందుశేఖర్ రక్షిత్
2490 2527 2588 2492

ద్వితీయ శ్రేణి

2480 83 84 86 88 93 95 96 97 98 2501 2 3 6 11 12 16 18 19 21 23 31 35 36 39 43 45 46.

బి. ఇ. 5/5 మైనింగ్

ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ప్రథమ శ్రేణి
2801 ఘనశ్యామ్
2803 టి. చెరియన్
2804 విశేష్ శర్మ
2813.

ద్వితీయ శ్రేణి
2800 2 6 9 10

బి. ఇ. / ఎలక్ట్రికల్

ద్వితీయ శ్రేణి
2884 86 87 88

బి.ఇ. 4/4 మెకానికల్

ద్వితీయ శ్రేణి
2841 42 43 44 45 46.

బి. ఇ. 4/4 మైనింగు

2851.

యమ్. ఎ. ప్రీవియస్ ఫిలాసఫీ

79 80 83 85 86 87 88 89 91 92 93 94 97 98 99 107 12 18 20 24 32 40 41 43 44

మరా: 82 84 104 5 84 86 ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

యం. ఎ. ప్రీవియస్ పొలిటికల్ సైన్స్

201 2 3 8 12 13 14 15 16 17 20 21 22 23 24 26 28 31 35 36 45 52 714.

మరా: 204 5 32 49 50 57 ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

యం. ఎ. ప్రీవియస్ జాగ్రఫీ

353 55 58.

యమ్. ఎ. ప్రీవియస్ ఇంగ్లీషు లిటరేచర్

425 27 32 33 34 35 36 37 38 39 43 49 52 54 56 59 60 69 77 88 90.

యమ్.ఎ ఫైనల్ పొలిటికల్ సైన్స్

ప్రథమ శ్రేణి
781 కృష్ణారావు, 797 సయంద్ జావిద్ అలం

ద్వితీయ శ్రేణి
777 78 79 80 83 84 88 94 95 96 98 99 801 4 12 15.

మరా: 791 92 ఫలితాలు తరువాత ప్రకటించబడును.

యమ్.ఎ. ఫయినల్ హిస్టరీ అండ్ కల్చర్

ప్రథమ శ్రేణి
918 జకియా బేగం
914 బి. జ్ఞానపురుషుడు

ద్వితీయ శ్రేణి
908 9 10 11 12 13 15 16 17.

యమ్.ఏ.ఫైనల్ జాగ్రఫీ

ద్వితీయ శ్రేణి
933 34 35 36 38

యమ్. ఏ. ఫయినల్ సంస్కృతం

ప్రథమ శ్రేణిలో డిస్టింక్షన్
978 ఆనందతీర్థ వర్షేడికర్.

ప్రథమ శ్రేణి
974 బి. నర్సి హాచార్యులు.
979 యం. యస్. రంగాచార్య.
977 వి. అనసూయా దేవి.
981 వి. వెంకటశేషశర్మ

ద్వితీయ శ్రేణి
975 976.

యం. యస్సీ. ఫయినల్ ఫిజిక్స్

ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో ఫస్టు డివిజన్
276 బి. శ్రీనివాసాచార్యులు.
289 మలిని పాలం.
279 ఇ. వెంకటరామశాస్త్రి.
287 యస్. రాధాకృష్ణ.
277 ఎ. నర్సింహాచారి.

ద్వితీయ శ్రేణి
270 71 72 73 74 75 78 80 81 82 84 86 88 90 91 92 93.

నేషనల్ స్కాలర్‌షిప్స్

ఈసారి నెంబర్లుగల విద్యార్థులకు భారత ప్రభుత్వపు నేషనల్ స్కాలర్ షిప్పులు మంజూరు చేశారు.

బి ఎ పార్టు 2

రోల్ నెంబర్లు: 6554 3676 3648 3610 3645 6642 4730 6714 3659 6545 3890.

బి. యస్సీ పార్టు 2
2026 901 1235 2581 2008 1906 2333 287 622.

బి యస్సీ. (స్పెషల్)
2 4.

బి కాం. పార్టు 2
7641 7654

యల్. యల్. బి (ఫయినల్)
844.

బి. ఇ. డి.
221.

మెట్రిక్యులేషన్
58.

రూపాయి మారకం విలువ తగ్గింపు

ఎగుమతుల అభివృద్ధికి దోహదం

న్యూఢిల్లీ, జూలై 1

ఏ దేశంలో అయినా అందులో మా ముఖ్యంగా కొత్తగా అభివృద్ధిపరచుతున్న దేశంలో ఎగుమతి అభివృద్ధి ఎంతో అవసరం. మన పరిశ్రమలకు అవసరమయ్యే యంత్రాలూ, ఇతర భారీపరిశ్రమగుర్తులు దిగుమతి చేసుకోడానికి ఎంతో అవసరమైన విదేశీ మారక ద్రవ్య సముపార్జనకు ఎగుమతులే మూలాధారం. దేశంలో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించినవాటిను చి ఎగుమతుల అభివృద్ధిగాయి తీవ్రతరమైంది. దేశాలు స్వాతంత్ర్యం రాకముందు మన దేశం నుంచి ఒక్క బ్రిటన్‌కు మాత్రమే ప్రధానముగా వ్యవసాయోత్పత్తులు ఎగుమతి అవుతుండేవి. తయారీ సరుకులయంత్రాలు లేదా ఇనుపరింగు సామగ్రులు మొదలయినవేవీ మన దేశం నుంచి ఎగుమతి అయ్యేవి కావు.

పంచవర్ష ప్రణాళికల ద్వారా ఒక వంక ఎగుమతుల మూలముగా ఇంకా ఎక్కువ ఆదాయం సంపాదించాలనీ మరొకవంక దిగుమతుల వస్తువులు పూర్వం కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతిచెయ్యాలనీ ఉద్దేశ పడింది. గత 15సంవత్సరాలుగా మనము చేసిన తీవ్రకృషి మూలముగా మనం ఏటా రూ 600కోట్ల విలువమేరకు సరుకులు ఎగుమతిచెయ్యగలుతున్నాం. కాని మన దిగుమతులు శీఘ్రంగా పెరుగుతున్నాయి. పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశంలో పెద్దఎత్తున అనే పరిశ్రమలు స్థాపించడం మూలముగా యంత్రాలు, భారీ సామగ్రులు విదేశాలనుంచి విస్తారంగా దిగుమతి చేసుకోవలసివస్తున్నది. ఇలాఎగుమతుల మూలముగా వచ్చే ఆదాయం కంటే దిగుమతుల మూలముగా అయ్యే ఖర్చు విపరీతముగా పెరిగిపోవడంచేత మనం విదేశీ సహాయం అర్థించవలసి వచ్చింది.

మన రూపాయి మారకం విలువ తగ్గించడానికి ఒక కారణం ఇది. మన ఎగుమతుల అభివృద్ధికి ప్రోత్సాహము కల్పించడానికి దిగుమతులను సాధ్యమైన మేరకు తగ్గించేలా చేయడానికి ఈ మార్పు దోహదకారి కాగలదని అశిస్తున్నారు. ఎగుమతుల అభివృద్ధికి ప్రోత్సాహము కల్పించడానికి ఇటీవలి మేరకు అమలులో ఉన్న వివిధ పథకాలను ఎగుమతి అభివృద్ధి పథకాలని వ్యవహరిస్తున్నారు. వీటిని అప్పుడప్పుడు మారుస్తూవచ్చారు. ఎగుమతిదారులకు సబ్సిడీ ఇవ్వడానికి వీటి ద్వారా అవకాశం కలిగింది. ఉదాహరణకు మాలు వస్త్రాల ఎగుమతిదారులకు మూటకి రూ 15ల నుంచి రూ 0 వరకు ఈ విధముగా సబ్సిడీ కింద అభిస్తున్నది అయితే తర్వాత కర్మాగార ఈ పథకాల మూలముగా కొన్ని అవకాశాలు వచ్చాయి. వర్తకులు కొన్ని అక్రమాలు చేయడం ప్రారంభించారు. కొందరు బ్రోకర్లు పట్టుదీరలు నిగ పూర్‌లో మరీ తక్కువ ధరకు అమ్మినట్లు లెక్కలు చూపి సబ్సిడీ సంపాదించారు అతర్వాత వాటినే యెక్కువ ధరకు అమ్మకొని విదేశపు లాభాలు ఆర్జించారు ఇట్లా చాలా విరుకుల విషయములో జరిగింది ఇది ఇలా వుండగా మనకు అంతగా అవసరము లేనివస్తువులు కూడా పెద్ద యెత్తునదిగుమతి చేసుకోవడం యెక్కువయ్యింది.

రూపాయి మారకం విలువతగ్గించకుండానే కేవలం యెగుమతుల అభివృద్ధి పథకాల మూలముగా యెగుమతుల మూలముగా ఆదాయం సంపాదించవచ్చునని కొందరు వాదించారు. కాని అవరసరిత్యా పొద్యం కాదని వాస్తవంగా జరుగుతున్న దాన్నిబట్టి చూస్తే ఈ వాదం నిలువదని స్పష్టము అవుతోంది. అందువల్ల మన రూపాయి మారకం విలువ తగ్గించి యెగుమతులకు ప్రోత్సాహం కల్పించాలని దిగుమతులకు సాధ్యమైన మేరకు తగ్గించాలి చెయ్యాలని ప్రభుత్వం ఉద్దేశించింది.

కేరళలో రాజకీయ సుస్థిరత్వానికి ప్రజల కృషి

అవసరమని శ్రీమతి గాంధి ఉద్బోధ

త్రివేంద్రం, జూలై 1

కేరళలో రాజకీయ సుస్థిరతకు కేరళప్రజలు అత్యంతకృషిచేయవలసి వుందని ఈరాజకీయ సుస్థిరత్వానికి ఈమార్గం వినా గత్యంతరం లేదని నిన్నఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

శ్రీమతిగాంధి విదేశీయులతో మాట్లాడుతూ ఒక ప్రశ్నకు సైనికాధాన్యం చెప్పారు.

రాష్ట్రంలో రాజకీయ అస్థిరతకు ప్రభుత్వ సుస్థిరత్వం మొదలయిన అంశాలు ప్రజల శ్రద్ధాక్తులపైన, కృషిపైన ఆధారపడి వున్నాయని అన్నారు.

లంచ తీసుకున్న ఆర్ ఐ పట్టుబడి

హైదరాబాదు, జూలై 1

చిత్తూరుజిల్లాకు చెందిన ఒక రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒకరిమండి రు. 40 లంచం తీసుకుంటుండగా ఆవినితి నిరోధకశాఖ వారు పట్టుకున్నారు

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్నతనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేకవిధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయసు కాక విసుగు చెందిన యెడల ఈ దివమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్‌స్పెషలిస్టు కాలవిధములైన గుప్తరోగములను వయసుదేహిన వారిని కలిగిన పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

పరమల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము— ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున
సికింద్రాబాద్.

హైదరాబాదు సిటి సివిల్ కోర్టు, సెకెండు అడిషనల్ జడ్జికోర్టులో

I. A. NO. 275 of 1966
in
O. S. NO. 68 of 1964

టి రాజేంద్రప్రసాద్ .... వాది పిటిషనర్
Vs
టి వెంకటామయ్య .... ప్రతివాది

పై అప్లికేషను ప్రతివాది హాజరగుటకు 7-7-66 నకు నోటీసు జారీ చేయబడినది. ప్రతివాది హాజరుకానియెడల పైకేసు ఎక్‌పార్టీగా తీర్పునింపబడును.

హైదరాబాదు 1-7-66 } చల్లా ఓబుళపతి చౌదరి వాది అడ్వొకేటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య పరిశ్రమల శాఖ

(ఉద్యోగపదకాలు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ హైదరాబాద్

పార్టు I

దిగువ సూచించిన పదవులకు, హైదరాబాద్, నిజాంపాడ్ మరియు నగర నివాసులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
ఇంటర్వ్యూ చెక్ లిస్టు నింపుట కు విధానం

వైర్ మన్ సెక్షన్

	పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
I ఇన్స్పెక్టర్.	1	135/- మొత్తం
అసిస్టెంట్ ఇన్స్పెక్టర్.	1	75/- ,,

ప్లంబింగ్ సెక్షన్

	పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
II ఇన్స్పెక్టర్.	1	125/- మొత్తం
అసిస్టెంట్ ఇన్స్పెక్టర్.	1	75/- ,,

దరఖాస్తుదారులు దిగువ యోగ్యతలు కలిగి యుండవలెను,

ఇన్స్పెక్టర్:-

సాధారణ విద్యాయోగ్యతలు

కనీసం కొత్త 9వ తరగతి ప్యాసు

సాంకేతిక విద్యా యోగ్యతలు

రెండు సంవత్సరాల అనుభవంతో పైన పేర్కొన్న వృత్తిలో ఆలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు లేదా సమానమైన వారికి ప్రాముఖ్యం.

వయస్సు:- 40 సం. లోపు

అసిస్టెంట్ ఇన్స్పెక్టర్స్

సాధారణ విద్యాయోగ్యతలు

కనీసం కొత్త 9వ తరగతి ప్యాసు

సాంకేతిక విద్యా యోగ్యతలు

ఒక సంవత్సరం అనుభవంతో పైన పేర్కొన్న వృత్తిలో ఆలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు.

వయస్సు: 40 సం. లోపు.

దరఖాస్తు దిగువ సంతకం చేసి వారికి 15-7-66 సా॥ 5-0 గం॥ లోపు అందచేయవలెను ఇతర సమాచారం అసిస్టెంట్ డైరెక్టర్ ఉద్యోగపదకాలు) కార్యాలయం, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్ నుండి పొందవచ్చును.

అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగపదకాలు)

పార్టు II

హుసేన్‌సాగర్‌లో ఇటీవల గేట్ బ్రయినింగ్ సెంటర్‌లో దిగువ వృత్తులలో శిక్షణ పొందుటకై హైదరాబాద్, నిజాంపాడ్ మరియు నగరము నివాసుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

పదవుల సంఖ్య	వృత్తి పేరు	అభ్యర్థుల సంఖ్య
1.	వైరిమన్	45
2.	ప్లంబింగ్	42

శిక్షణకాలం 18 నెలలు ఎంపికైనవారికి నెలకు రు 20/- స్టయిపెండ్ చెల్లించబడును.

అభ్యర్థులు దిగువ విషయముల వృత్తి పరుచవలెను.

1. విద్యాయోగ్యతలు. కనీసం 8 తరగతి ప్యాసు
2. వయస్సు: 15 నుండి 25 సం॥ మధ్య
3. అభిమోటుబాండు వారి చానిపై ఇద్దరు సెక్యూరిటీల సంతకాలు చేసి యుండవలెను.

దరఖాస్తులు దిగువ వారికి 15-7-66 సా॥ 5-0 గం॥ లోపు అందవలెను. ఇతరసమాచారం అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగపదకాలు) కార్యాలయం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ హైదరాబాద్ నుండి పొందవచ్చును.

అసిస్టెంట్ డైరెక్టర్
(ఉద్యోగపదకాలు)

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నేను, (పచ్చా సుశీలాబాయి W/O పచ్చా సుబ్బారావు నాయుడుగారు) అదిలాబాదు జిల్లా చెన్నూరు తాలూకా, కాచవల్లి గ్రామమందు నా పేరున పట్టాఉన్న భూములను (సర్వే నంబర్లు 125/2; 125/2; 127/4) లాండు మార్టుగేజి బ్యాంకులో తనఖాపెట్టి అప్పు తీసుకొనుచున్నాను. కావున దీనివిషయమై ఎవరికైనా ఎట్టి అక్షేపణ ఉన్నయెడల, ఈ నేటి మొదలుకొని, నాలుగు రోజులలోగా ఈ క్రింది అడ్రసుగల నా ప్రస్తుత నివాసమందు తమ అభ్యంతరమును తెలుపుకొనవచ్చును. పదరు గడువు దాటిన తరువాత దీనివిషయమై ఎట్టి అక్షేపణలు చెల్లవు.

ఇట్లు

హైదరాబాద్ అడ్రసు:
H NO. 19-2 6 7
శేషాద్రిగుట్టా హైదరాబాద్-29

Sd/ పచ్చా సుశీలాబాయి
తేది: 1-7-1966





హైదరాబాదు-ఎ

ఆదివారము జులై 3

(416.4 మీ 740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 వందే మాతరం వార్తా క్రమము వివరణ, 6-10 భక్తిరంజని, 6-40 అం॥వా, 6-45 మా॥ముత్తాసలి, 6-50 వాద్యగోష్ఠి 7-00 తె॥వా, 7-15 సంగీత శిక్షణ 7 20 అమరవాణి 7 45 సుగం సంగీత 8-00 అం॥వా, 8.15 హిం॥వా, 8-30 సంగీతామృతం 9 8 వాతావరణ సూచన వర్గం 10 00మరాటి క్రోశలు 10 30 కన్నడ క్రోశలు 11-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 ఆర్కెస్ట్రా రేడియో 1-00 రంగవల్లి 1-30 అం॥వా, 1-40 చిత్రపథ్ పే॥ 1-50 తె॥వా, 2-00 వాతావరణ సూచన సంగీతము 2-10 ఉ॥వా, 2-30 కాలవినోదము 3-00 అంతస్తులు రేడియో సంగీత శబ్ద చిత్రము సమర్పణ, నగరపాలక పిల్లలు నిర్వహణ విపురుషోత్తము 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయ బాడ వరె 6 00 అం॥వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యాపారాయిక విషయాలు, 7-00 తె॥వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, విరామసంగీతం, 7-30 సమస్యాపూరణము 7-45 వనమహోత్సవము సందేశము శ్రీ యస్ వెంకటరామయ్యగారు (ఆంధ్రప్రదేశ్ అరణ్యశాఖామంత్రి) 7 55 విరామ సంగీతం 8-00 ఆంగ్లప్రసంగం 8-10 విరామ సంగీతము 8-15 ఈమధ్య పుపాట 8-20 నగరవాణి నగర క్రోశలు స్కెచ్ లేఖ్యా సమాజం 8-30 చిత్రసీమ 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం॥వా 9-15 ఉ॥వా, 9-30 ప్రసంగము (ఉర్దూ) 9-40 క్రోశల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9 45 రూపకము (ఉర్దూ) 10-15 ఓపార్ వాడ్ టూమోర్. 11-35 వాతావరణ సూచన సమాప్తి, అనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

(89.42 మీ (8355 కిలోసైకిళ్లు)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వరె. 7-45 ప్రసార సమాప్తి.

49.04 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వరె, 9-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 12-30 టి. యస్. చంద్రశేఖర్. వేణువు 1 00 హైదరాబాదు ఎ వరె, 2-10 గానసుధ 2-30 హైదరాబాదు ఎ వరె 4-15 ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసైకిళ్లు)

మ॥ 5-30 హైదరాబాదు ఎ వరె, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు ఎ వరె, 9-15 ఫోకస్, 9-30 వి. ఆర్. ధనము 10.31 హైదరాబాదు ఎ వరె 10 35 వాతావరణ సూచన, అనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోసైకిళ్లు

ఉ॥ 6-00 వందేమాతరం సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-40 అం॥వా, 6-45 మా॥ముత్తాసలి, 6-50 వాద్యగోష్ఠి 7-00 తె॥వా, 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి 8-00 అం॥వా, 8 15 హిం॥వా, 8-30 బొమ్మరిల్లు 9-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శేర్మాదేవి ఎల్. సుబ్రహ్మణ్యశాస్త్రి వీణ 1-00 రంగవల్లి 1-30 అం॥వా 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 వాతావరణ సూచన సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వరె, 4.00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలితసంగీతం వద్యవాద్యం, 6-00 అం॥వా 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 పంట పేరులు, 7.00 తె॥వా, 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతము, 7-30 సరస వినోదం, సమస్యాపూరణము 7 45 మన సంస్కృతి ప్రవచనం 7-50 చిత్రతరంగిణి 8-15 హిందీలో వార్తాక్రమము 8-30 లయ విన్యాసము 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం॥వా, 9-15 ఫోకస్, 9-30 సంగీత కచేరీ 10-30 అం॥వా, 10.35 అనగణమన, ప్రసార సమాప్తి.

అణ్వాయుధ నిషేధ సంధి ప్రయత్నాలు

మరింత క్లిష్టపరచవద్దని జెనీవా సమావేశంలో అమెరికా విజ్ఞప్తి

జెనీవా, జులై 1

అణ్వాయుధాల విస్తరణను నిరోధించే సంధి కుదుర్చు కొనటంలో ఇప్పటికే క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్న మన లోచనలను మరింత క్లిష్ట పరిస్థితులలో పడవేయవద్దని అమెరికా జెనీవా నిరాయుధీకరణ సభకు విజ్ఞప్తి చేసింది.

అదనముగా అయుధంగా లోలు చర్యలను ఇందులో చేర్చటానికి యత్నించటమువల్ల అణ్వాయుధ విస్తరణ నిరోధక సంధి వాయిదా పడే ప్రమాదము ఉన్నదని అమెరికా ప్రతినిధి విలియమ్ ఫాస్టర్ హెచ్చరించారు అందువల్ల మనలో "ఎవ్వరికీ ప్రయోజనము ఉండబోదు" అని ఆయన అన్నారు.

అమెరికా ప్రతిపాదించిన సంధి ముసాయిదాకు సోవియట్ ప్రతినిధి తెలిపిన ఆక్షేపణలకు శ్రీ ఫాస్టర్ జవాబిస్తూ ఈ ముసాయిదాలోని వివిధ అంశాలను వివరించారు. ఈ ఒప్పందముతో ఇతర క్లిష్టమైన అంశాలను తోడించటమువల్ల వచ్చే ఇబ్బందులను గురించి కూడా ఆయన చెప్పారు

అణ్వాయుధ విస్తరణ నిరోధక సంధి నిరాయుధీకరణకు హామీవంటిది "దీర్ఘకాలము క్లిష్టమైనది, పరిమితమైనది" అన్నారాయన. తరువాతి ఒక ఒక అంశాలకు పరిమితమైంది. "ఇది కుదిరిన తరువాత ఇతర క్లిష్టమైన సమస్యాంశాలపై ఒప్పందాలు కుదుర్చుకొనుటకు వీలు కుదిరింది" అన్నారు శ్రీ ఫాస్టర్.

ఇతర చర్యలను గురించి అమెరికన్ ప్రతినిధి ఇట్లా చెప్పారు: "అణ్వాయుధ పరీక్షల నిషేధానికి సమగ్రమైన సంధి కుదుర్చుకొనుటకు, అయుధాల తయారీకి ఉపయోగించే అణు విచ్ఛేదక పదార్థము ఉత్పత్తి నిలిపివేయటానికి అమెరికా సిద్ధముగా ఉన్నది" అని చెప్పారు శ్రీ ఫాస్టర్.

"అణ్వాయుధాలను ప్రయోగించే రాకెట్ల సంఖ్యపై పరిమితులు విధించే విషయములో తక్షణ పరిశీలనకు అర పాలని, అమెరికా ప్రతిపాదించింది. వీటి నిర్మాణాన్ని ఆపివేయటం సాధ్యమయ్యే పక్షములో ఈరాకెట్ల సంఖ్యను తగ్గించుకొనే విషయము పరిశీలించటానికి అమెరికా సర్వసిద్ధముగా ఉన్నది" అని శ్రీ ఫాస్టర్ స్పష్ట పరిచారు.

"ఇట్లా తీసుకొనే ప్రతిచర్య అణ్వాయుధ యుద్ధ ప్రమాదము తగ్గిస్తే దేశాలకు విస్తరించకుండా అపు చేయగలదు. అణ్వాయుధ యుద్ధ ప్రమాదాన్ని ఈ చర్యలు తగ్గించ గలవు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతి చర్య, అణ్వాయుధ విస్తరణనిరోధపు సంధికంటే మరా క్లిష్టమైనది. ఉదాహరణకు ఈ ప్రతి చర్యలోనూ సోవియటు రష్యా భూభాగములోకి కలిపి చేయటానికి అవకాశము ఉన్నది" అని శ్రీ ఫాస్టర్ చెప్పారు. అటువంటి తనిఖీలు అరగటానికి రష్యా అత్యంతరము చెప్పింది.

అణ్వాయుధాలులేని దేశాలు తమ భద్రత విషయములో పడుతున్న ఆందోళనను అమెరికా గుర్తిస్తున్నదని చెబుతూ శ్రీ ఫాస్టర్, అమెరికా ప్రతిపాదించిన ముసాయిదా సంధిలో, ఈ విషయము ప్రస్తావించబడినదని అన్నారు.

పీకింగ్ విస్ఫోటనం శీఘ్రముగా అణ్వాయుధాలను అభివృద్ధి పరచుకోటానికి నిర్ణయించుకోవటము వల్ల మా కచ్చారా అంతర్జాతీయ ప్రతిపత్తి సమస్యలను ఉల్లంఘించి, ఇతర దేశాలు చేస్తున్న నిరాయుధీకరణ ప్రతిపాదనలనిగూడి అది తోసివుచ్చుతున్నందువల్లనూ "సమస్య మరింత క్లిష్టమవుతున్నది" అని శ్రీ ఫాస్టర్ చెప్పారు.

ఇలాంటి అభ్యంతరాలు ఉన్నప్పటికీ "నిర్మాణాత్మకమైన కృషి జరగటానికి అవకాశాలు లేకపోలేదు" ఇట్టి అవకాశాలలో అణ్వాయుధ విస్తరణ నిరోధక సంధి కుదుర్చుకోటానికి జరిగే ప్రయత్నము ఒకటి, అన్నారాయన "మన అందరి భద్రతా ప్రయోజనాలకు ఇది ఉపయోగపడుతుంది" అని శ్రీ ఫాస్టర్ చెప్పారు

పశ్చిమ నేపాల్‌లో భూప్రకంపన

నాల్గుజిల్లాలలో నష్టం కలిగినట్లు వార్తలు

కాట్మండు జులై 1

గత సోమవారంనుండి మూడు రోజులపాటు భూమి కంపించడం వల్ల నేపాల్ పశ్చిమజిల్లాలు నాల్గింటిలో తీవ్రనష్టం కల్గినది. ఈప్రాంతంలో రెండువేలమంది ఇండ్లు కూలడము ల్ల నిరాశ్రయులైనారు. పరిసుండి మరణించారు, ప్రభుత్వం తగు సహాయక కార్యక్రమాలను ప్రారంభించింది. సోమవారమునాడు పడుమార్లు మంగళవారం పాల్గుమార్లు బుధవారం మూడుమార్లు భూమి కంపించినది. ప్రకంపనవల్ల నష్టపడిన జిల్లాలు ధార్చులా, ఖాజా గుడోతి. కైలాండి ధాలాంగ్ జిల్లా కైలాపూర్ లో పడుగురు కైలాండిలో పరగక భాగాలు కూలిపడటంవల్ల ముగ్గురు మరణించారు. ధార్చూలాలో 18 ఇండ్లు నష్టమైనవి. ముగళవారం వాడు ధార్చూలాలో 40 ఇండ్లు దెబ్బతిన్నవి

'భద్రతావారోత్సవాలు

భారత రైల్వేలచే నిర్వహణ

న్యూఢిల్లీ, జులై 1

భారత రైల్వేలు 1966 జులై 4 నుండి జులై 10 వరకూ, 'భద్రతా' వారోత్సవాలను జరుపనున్నాయి. భద్రత యొక్క ప్రాముఖ్యాన్ని అందరికీ తెలియ చెప్పడానికి ఆకర్షణీయమయిన విధానాలు, పదాలుఉపయోగించి ప్రచారోద్యమాన్ని కొనసాగిస్తారు ముఖ్యమయిన కేంద్రాలలో 'భద్రతకు సంబంధించిన వాటాలాలా ఫిల్మ్ ప్రదర్శనాలు నిర్వహిస్తారు అవారము రోజులు విశ్రాంతి ధరించడానికి ప్రత్యేక పథకాలు తయారు చేస్తున్నారు.

బేగంపేట విమానంలో విమాన ప్రమాదము

హైదరాబాదు, జులై 1

భారత విమాన దళానికి చెందిన ఎయిర్ కార్పొరేషన్ విమానము బేగంపేట విమానాశ్రయము ఆవరణలో నిక్కు గ్రామముద్ద కూలిపడి పూర్తిగా కాలిపోయినది ఈ విమానము శిక్షణ కార్యక్రమములో కలదు. దీనిలోని ఒకేఒక పైలాటిపుడు ప్రమాదము నుండి తప్పించుకున్నాడు.

తిరుపతి నూతన్ థియేటర్

ఉస్మాన్ గంజ్ - హైదరాబాదు

హైదరాబాదు జులై 1

మిరపకాయలు	43	44
ఉల్లిగడ్డ	26	36
ఎల్లిపాయలు	20	24
నువ్వులు	130	140
కుసుమలు	22	120
ఆముదాలు	31	186
కరివేపకుప్పలు	120	129
అప్పి గోధుమలు	130	14
శనగలు	141	145
పసుపుగోల	100	23
పసుపుకొమ్ము	90	125
ఉలవలు	78	7
బెల్లము	68	68
తయిదలు	69	72
కందులు పెద్ద	65	91
కందులు చిన్న	75	80
పెసర్లు	95	98
మినుములు	95	03
శనగలు	82	108
అవాలు	125	175
కంటిపప్పు పెద్ద	114	117
కందిపప్పు చిన్న	103	108

యూరోప్ దేశాలతో భారతప్రభుత్వ ఉన్నత స్థాయి చర్చలు

న్యూఢిల్లీ, జులై 1

భారతప్రభుత్వం రూపాయి మారకం విలువ తగ్గించు సందర్భాలను తీయూరోప్ దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో రాజధానిలో వేటనుండి చర్చిస్తున్నది. ఆదేశాలతో భారత రాయబారులు ప్రత్యేకించి ఆదేశాల అధికారులతో మాట్లాడుతారు.

క్యాబినెట్ కార్యదర్శి శ్రీ డి. యస్ తోపి నాయకత్వాన సీనియర్ అధికారులు ఈవిదేశ అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

ఈచర్చలు కొద్దిరోజులపాటు సాగగలవని తెలుస్తున్నది.

బెంగుళూరు పూనాఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి కారణ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 1

మే 26వతేదీన జరిగిన బెంగుళూరు పూనా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి విధ్వంసకచర్యే కారణమని కేంద్ర ప్రభుత్వ రవాణాశాఖవారు ప్రకటించారు

శ్రీ కామరాజ్‌తో శ్రీ సంజీవయ్య చర్చలు

న్యూఢిల్లీ, జులై 1

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను నిన్న ఇక్కడ కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సంజీవయ్య కలుసుకొన్నారు.

ఆంధ్రకాంగ్రెసులో ఇటీవలవచ్చిన పరిణామాలను ఇతర వ్యవహారాలను శ్రీ సంజీవయ్య శ్రీ కామరాజ్‌కు వివరించి చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి తనమర్యాద జరిగిన ఒప్పందం గురించి కూడా ఆయన చెప్పారు.

అతర్వాత శ్రీ కామరాజ్‌ను శ్రీ ఎ పి. జైన్, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ బి ఆర్. భగత్, శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా శ్రీ జలీల్ ఖాన్ భగత్ కూడా కలిశారు.

కాన్పవాడ గీతపారిశ్రామిక కార్మిక సంఘం ఎన్నికలు

నిజామాబాద్, జులై 1

కాన్పవాడతాలూకా గీతపారిశ్రామిక కార్మిక సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినాయి. క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది.

ప్రెసిడెంట్: ఎ. రాఘులు లోధన్ కార్యదర్శి: కె వెంకటరత్నం, లోధన్ కార్యవర్గ సభ్యులు: శ్రీ గంగాగవుడు, రావంపల్లి, కాలాగవుడు వ. దూరు, వెంకాగవుడు, లోధన్, కాలాగవుడు రు. దూరు, నర్సాగవుడు చీర్కూరు, గంగాధరగవుడు, చింతకుంట లాలాగవుడు, నలి వారాగవుడు, చోప్పాపురం, రాజాగవుడు, పెంటకర్ది.

గంగాగవుడు, రావంపల్లిగారి ధన్యవాదములతో సభ ముగిసినది.

నేడే చూడండి

అమరావతి చిత్రాలవారి

పాదుకా పట్టాభిషేకము

తా: కాంతారావు, కాంతయ్య. హరనాథ్, దూళిపాళ, రమణారెడ్డి. కృష్ణ మరి. సూర్యకాంతం వగైరా.

సంగీతం ఘంటసాల

రాజేశ్వర్ - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు:
2-30, 6-00, 9-30

-ఉషా రిలీజ్

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815

మహారాష్ట్ర జాతర సందర్భమున ప్రత్యేక మార్నింగ్ షో

ఉ॥ 10-30 లకు

తోటలో పిల్ల కోటలో రాణి

(తెలుగు)

తా॥ కాంతారావు, రాజసుల రాజశ్రీ, గీతాంజలి.

రేట్లు: 60 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80

23వ మహత్తర వారం

అత్యంత వినోదాన్నిచ్చే అసమాన హాస్యరసగాథా చిత్రం.

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:
సి. పుల్లయ్య ఘంటసాల

తా॥ యస్.టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, రోజారమణి.

సాదర్ - హైదరాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

ప్రభాత్ - నిజామాబాద్

వెంకటలక్ష్మి - ఖమ్మం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి:

వద్దశ్రీ వారి:

సిరిసంపదలు

తా॥ వాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, పద్మిని, గిరిజ వగైరా

రాజేశ్వర్ - సికింద్రాబాద్

నేడు, రేపు, సోమవారము

ఉదయం 11-00 గంటలకు

తప్పక చూడండి!

రెండు నిండు గుండెల అనుబంధానికి అందమైన నిర్వచనం!

అమృతమయి

చెల్లా గోరింకా

నిర్మాత దర్శకుడు ప్రత్యగాత్మ

సంగీతం రాజేశ్వరరావు

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-30

నేడే చూడండి:

వి. వి. వి. యస్. యమ్. ప్రొడక్షన్స్

భక్తి విక్రమార్క

(తెలుగు)

తా॥ యస్. టి. రామారావు, అంజలి, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ.

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

వి. వి. వి. యస్. యమ్. పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి:

ఎన్. ఎ. టి. వారి:

పాండురంగమాహాత్మ్యం

(సరికొత్త ప్రింటు)

తా. ఎన్. టి రామారావు, వి. పద్మాదేవి, అంజలి నాగయ్య, శివరావు వగైరా.

దర్శకత్వం: సంగీతం:
కె. కామేశ్వర రావు టి. వి. రాజు

కమల్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30

-శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి నేడే చూడండి

విక్రమ్ ప్రొడక్షన్స్

అమరశిల్పి జక్కన్న

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకత్వం: సంగీతం:
వి. ఎస్. రంగా ఎస్. రాజేశ్వరరావు

అలంకార్ - సికింద్రాబాదు

ఆటలు: 8 00 6-30, 9-30

తా॥ ఎ. వాగేశ్వరరావు, వి. పద్మాదేవి, రేలంగి, గిరిజ, సూర్యకాంతం, హరనాథ్. -వజయుగ

కమలా నెహ్రూ గర్ల్స్ పాలిటెక్నిక్

హైదరాబాద్-(ఆం. ప్ర.)

ప్రవేశ తేదీ పొడిగింపు

పరీక్షా ఫలితాలు ఆలస్యంగా ప్రకటింపబడటం మార్కుల మెమొరాండో పొందడంలో ఆలస్యం జరుగుతుండటంవల్ల 1966-67 సంవత్సరానికై ఈ పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం తరగతులలో ప్రవేశానికై దరఖాస్తుల తీసుకొనే తేదీ సోమవారం 11 జూలై 1966 వరకు పొడిగింపబడినది అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు 11-7-66 తర్వాత అందిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

విజయవంతమైన 10వ సంయుక్త వారం

అపవిత్ర ప్రణయసన్నివేశాలతో ఉత్తమ వినోదాన్నిచ్చే చిత్రం

శ్రీవిఠల్ ప్రొడక్షన్స్ వారి

అగ్నిబరాటా

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: వి. విఠలాచార్య

సంగీతం: విజయ కృష్ణమూర్తి

నా॥ ఎన్. టి. రామారావు, రాజశ్రీ, వాణిశ్రీ, ముక్కామల, రామదాస్ (మాతన నటుడు), రమణారెడ్డి, మధుమాల (కొత్త నటి), కాంతారావు.

అశోక్ హైదరాబాద్ — అంజలి నిజాంబాద్

రోజు 3 ఆటలు; 2-30, 6-00, 9-30

మరియు 5వ వారం! లక్ష్మి—వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

వేడే చూడండి: వేడే చూడండి:



(కొత్త ప్రింటు)

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30

ప్రదర్శించబడుచున్నది: రాజరాజేశ్వరి—వరంగల్

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 26—6—66 న వైజాగు జిల్లాపై పిల్లల పార్కుకు ప్రారంభోత్సవము చేశారు. ఎడమవైపు ప్రధానికి పిల్లలు స్వాగతము తెలుపుతున్నారు.

ఆహారంకోసం ఖనిజాల కోసం సాగరాల అన్వేషణ

అమెరికా దేశీయాంగమంత్రి స్టూవర్ట్ యూడల్ సూచన

వాషింగ్టన్, జూలై 1

వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధికి సహాయం అందజేయటంలో అగ్రగామిగా ఉంటున్న అమెరికా, సాగరాల నుంచి ప్రపంచ ప్రజలకు పుష్కలంగా ఆహారం, ఖనిజాలు లభింపచేయగల పథకాన్ని ఒకదానిని రూపొందించదగునని అమెరికా దేశీయాంగమంత్రి స్టూవర్ట్ యూడల్ మంగళవారం నాడు మాచించారు.

వచ్చే 25 సంవత్సరాలలోనూ సముద్రాలనుంచి ఇప్పటికంటె రెట్టింపు ఆహారాన్ని సంపాదించగలిగాలన్నారాయన.

"మహాసముద్రాల విజ్ఞాన శాస్త్రం" గురించి జరుగుతున్న సాగర పరిశోధక శాస్త్రజ్ఞుల మహాసభకోసం కయారు చేసుకొన్న ప్రసంగంలో శ్రీయూడల్ ఈమాటలు చేశారు.

ఈమహాసభలో 140 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. "పరిశ్రమల, ప్రభుత్వ, విద్యారంగాల ప్రతినిధులితమంది మనచేశం తలపెట్టిన సాగర విజ్ఞానానికి సంబంధించిన సంపూర్ణ కార్యక్రమాల చర్చకు ఒక్కసారి ముందెన్నడూ సమావేశం జరుపలేదు" అన్నారు శ్రీ యూడల్.

అమెరికాకు ఈ నాడు ప్రొటీన్ పదార్థాలు, ఖనిజ పదార్థాలు పుష్కలముగా ఉన్నాయి. దేశంలో అవసరాలకు కావలసినంత రసాయన, నిర్మాణ వస్తువులు ఉన్నాయి. అయితే ప్రపంచంలో చాలామంది పోషకాహారత పెచ్చుగాఉన్నది. అన్నారాయన.

ప్రొటీన్ (మాంసకృత్తుల) లోపం గల ప్రదేశంలో చేపలు ఆ లోపాన్ని పూరించగల మంచి ఆహారం అన్నారాయన.

"ప్రపంచ ప్రజలలో సగం మంది లోపు ప్రజలకే చాలినంత మాంసకృత్తులు లభిస్తున్నాయి" అని అంటూ శ్రీ యూడల్ ఇట్లాంటెప్పారు.

"ఈనాడు తృణధాన్యాలు తినే వారికి కావలసిన మాంసకృత్తులను సరఫరా చేయవలసిన మాంసాహారములో 80 శాతం మత్స్యాహారంనుంచి లభిస్తుంది"

"సాగరాలు దాదాపు ఇంతవరకు స్వాధీనంచని కొత్త ఖండాల వంటివి" అన్నారు.

"ఈనాడు భూమిమీద గనులలో లభించేంతగాని లేదా ఇంకా హెచ్చుగాగాని నము ప్రజాలలో పెట్రోలియం, గ్యాస్, ఖనిజాలు, రసాయనాలు దొరికే అవకాశం ఉన్నదనుకొనటానికి ఆస్కారం ఉన్నది" అన్నారు శ్రీ యూడల్.

ఎన్నికలకుమూడునెలలుముందు ప్రభుత్వం రాజీనామా నివ్వాలి

ఎన్నికలు స్వేచ్ఛగా జరుపుటకిది అవసరమని శాసనసభలో శ్రీ గౌతు లచ్చన్న సూచన

హైదరాబాదు, జూలై 1

జరలు ఎన్నికలు నిష్పక్షపాతంగానూ, న్యాయంగానూ జరుగుటకు వీలుగా, మంత్రివర్గం మూడు నెలలు ముందుగానే రాజీనామా చేయాలని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీలచ్చన్న నిన్న శాసనసభలో సూచించారు.

గవర్నరు ప్రసంగంమీద జరుగుతున్న చర్చలో పాల్గొంటూ శ్రీ లచ్చన్న పైసూచన చేశారు. చర్చకు ముఖ్యమంత్రి సోమవారమునాడు సమాధానమిస్తారు.

ప్రభుత్వయంత్రాంగాన్ని అధికార పార్టీ ప్రయోజనాలకు వాడుకున్నారంటూ, శాసనాడలో జరిగిన రాజకీయ సభలసందర్భములో పంచాయతీసమితి జీపులను వాడిన వివరాలను శ్రీ లచ్చన్న ఉటంకించారు.

వంశధార ప్రాజెక్టును ప్రభుత్వము చేపట్టే సూచనలు కనుపించటము లేదన్నారు. ఎన్నికలు వస్తున్నాయి కనుక ప్రాజెక్టులకు కంటుస్థాపనలు చేస్తున్నారని. ఎన్నికల అనంతరం అవి సమాధి రాళ్ళుగా అలాగే వుండిపోతాయని శ్రీ లచ్చన్న వివరించారు.

పాడువును బోధించే ప్రభుత్వము, శాసనాడ రాజకీయ సభల సందర్భములోనూ, ప్రధానమంత్రి రాక సందర్భంలోనూ విపరీతంగా సొమ్ము ఖర్చు చేయటాన్ని సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ కర్మ విరసించారు.

ప్రధాని విజయవాడలో వున్నది కొన్నిగంటలే అయినా బందరు రేవర్లకు 50 వేలు, స్నానాల గదికి లక్ష రూపాయలూ ఖర్చు చేయటాన్ని వీరు ఉటంకించారు. ప్రధాని చిత్రాలను ప్రకట లక్షలకు వేసినందుకు శ్రీ కర్మ తమవాదాన్ని వ్యక్తపరిచారు.

కోస్తా జిల్లాలలో తరచూ కరువుకు గురయే ప్రాంతాలకు శాశ్వతపరిష్కార పోపాయాన్ని చెప్పాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ కృష్ణంరాజు బహదూర్ శ్రీ నరసయ్య సూచించారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ బాపనయ్య ప్రసంగిస్తూ, ప్రజాశక్తులు దరిద్రులను మరింత ధనికులుగానూ, దరిద్రులను మరింత దరిద్రులుగానూ మారాయని అన్నారు.

వెనుకబడిన తరగతులవారు, మిగిలినవారి స్థాయికి అభివృద్ధి చెందేవరకూ, ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న సహాయ కార్యక్రమాలను కొనసాగించాలని వీరు సూచించారు.

ప్రజాశక్తి కుటుంబపు ఇబ్బందులను కాదాన్ని మితవాద కమ్యూనిస్టు శ్రీ వి. కృష్ణ వర్మ తిరస్కరించారు. ప్రజాశక్తులనిస్తే, మనకుటుంబాన్ని కాపాడుకోగలరని అనేవారాదన్నారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలలో ప్రభుత్వము కాంతిని కాపాడుటకు అనుసరిస్తున్న విధానాలను వీరు విమర్శించారు.

భూ సంస్కరణలు కనుకుడుపుగా తయారైనాయని శ్రీ శ్రీ కృష్ణ అన్నారు. ఒక మాజీ జమీందారుకు ఆరువేల యెకరాలభూమిని అట్టిపెట్టుకొనుటకు అనుమతించిన ప్రభుత్వము, ఆ జిల్లా పాగు చేసుకొంటున్న పేద హరిజనులమీద పెత్తాలీలు విధిస్తున్నదని వీరన్నారు.

అవినీతి పాల్పడిట్లు కాంగ్రెసు మీద ప్రభుత్వానికి ఫిర్యాదులేశామనీ, అధికారులు చేరినట్లు కూడా ప్రభుత్వం తమకు జాబు రాయకపోయినా, వారిని జిల్లా సదాచార సమితి అధ్యక్షులుగా నియమించారని శ్రీ శ్రీ కృష్ణ అన్నారు.

మాచెర్ల నియోజకవర్గంలో కార్మిక సమ్మెను ప్రస్తావించి, దానిని పరిష్కరించుటకు ప్రభుత్వం యింత వరకూ పూనుకోనందుకు వీరు విమర్శించారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా, అ ఫ్యాక్టరీని ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు.

గాజులపల్లి దొరతనపు దుకాణాలను పర్యవసానాలని, అతివాద కమ్యూనిస్టు శ్రీ వనమాలి సూచించారు.

లేఖావళి

రోడ్డు ప్రమాదాలు - తక్షణ కర్తవ్యం :-

ఆర్యా!

అనుదినం పత్రికలలో రోడ్డు ప్రమాదాలగూర్చి పఠనం చదవడం అనివార్యమైపోయింది. ప్రమాదాలంటే అనుకోకుండా ఆకస్మికంగా జరిగేవి అనే నిత్యం పత్రికలలో ప్రమాదాలవార్తా కొందరు మృతి చెందుతున్న వార్తలు గోచరిస్తున్నాయి.

అసలు ఈ ప్రమాదాలకు కారణము ఏమిటి- వాయు, మనో వేగాలతో వాహనాలను నడిపే ప్రయత్నాలా? రోడ్డు నియమాలు పాటించక నిర్లక్ష్యంగా సంచరించే ప్రజానీకమా? లేక రోడ్డు నియమాలు సక్రమ పద్ధతిలో అమలు పరచలేని రక్షక భటులా? అని ప్రశ్నిస్తే ఈ మూడింటి సమన్వయమే ఈ ప్రమాదాలకు కారణమని చెప్పకతప్పదు.

మన రాజధాని నగరంలో పలు ప్రాంతాలలో కాలిబాటలు పర్యాటు చేశారు అధికారులు. కాలిబాటను ఉపయోగించడి అని ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషలలో బోర్డులు తగిలించారు. అంతటితో బాధ్యతతీరిపోయిందనుకోవడంలో ఘనతలేదు. ఈ కాలిబాటల పరిస్థితి ఎలా వుందిరా అని ఆలోచించి తగిన చర్యలు కూడా చేయాలి. అతిముఖ్యస్థలాలైన పిక్చర్ పాలస్, కోఠి, ఆఫ్ జిల్ గేట్, పత్తర్ గట్టి, చార్మినార్ ప్రాంతాలలో ఈ కాలిబాటలు పూర్తిగా చిల్లర దుకాణదారుల హస్తగతం గా ఉండడం యథార్థము. సైకిళ్ళు, బిచ్చగాళ్ళు, తోపుడుబళ్లు, వ్యాపారస్థుల పార్కింగ్, వేలాడగట్టబడిన వస్త్రములు, పాన్ పొగాకు ఈ కాలిబాటలకు అలంకారాలు. కాలిబాటలు ఖాళీ లేక నడిరోడ్డుపై నడిచే ప్రజానీకం పాదచారులకు కలగడం విచారకరం. అధికారులకు ఈ విషయం తెలియదా అంటే తెలుయును కాని పట్టింపులేదు.

ఇక ఆర్. టి. సి. బస్సు దయవల్ల కోతికి కొబ్బరికాయ చిక్కినట్లు స్టీరింగు దగ్గర కూర్చుంటే శెప్పకరం గానీ స్పీడుతో, నడప్ ప్రజలతో ప్రయాణీకులను ఉక్కిరిబిక్కిరి చేయడము, స్టాఫ్ కాని, పోలీసులుగాని బస్సు దిగబడి రోడ్డు మధ్యలో కూడ బస్సు ఆపడం జరుగుతున్న విషయమే.

రద్దీ వేళలలో ముఖ్యంగా సాయంసమయాలలో రోడ్డు కడ్డగా కనీసం గంటలకొద్దీ బారాసానికొట్టే ప్రజలు అక్కడక్కడ కనిపిస్తుంటారు. దీనికి కారణం నిర్లక్ష్యం.

రాజధానిలోనే రోడ్డు నియమాలపట్ల సరైన జాగ్రత్తలేనప్పుడు మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఎలా వుందో వ్రాయవలసిన అవసరంలేదు.

ఇకనైనా "ఎడమ ప్రక్క పోవలెను" అన్న నియమ మాహాత్మ్యాన్ని పాదచారులకు కూడా నా? అన్న సందేహాలు గతకమానదు. ఎడమ ప్రక్కగా పాదచారులు పోతున్నప్పుడు వెనుకగా వస్తున్నదో ఎలా తెలుసుకొంటారు? ఈ విషయం రక్షకభటులు గమనించి తగిన నియమాలు పర్యాటుచేసి అనేక ప్రజానీకానికి తరచుగా కరపత్రముల ద్వారానూ, ప్రతి వీధిలో, బార్డులో రోడ్డు నియమాల గూర్చి ఫిలిం ప్రదర్శనల ద్వారానూ ఉపన్యాసముల ద్వారానూ, ప్రతి పాఠశాలలో ప్రచారము ద్వారానూ తెలియజేయవలసిన అవసరమెంతో కలదు.

నియమాలు పాటించని దయవల్ల పలు చోటనే దర్యాప్తినిలోపాలి, అంతే గాని మొత్తం మార్కెట్, ఇసిర్ బాగ్ వంటి ప్రాంతాలలో ఆటోమేటికు పోలీసు స్టాపులు "స్టాప్" అని చూపిస్తున్నా పోలీసువారి కళ్ళు మొదుచేసే వారి చిత్తం వచ్చినట్లు బస్సులు నడపడం యథార్థం. అందుచేత ప్రమాదములు కొనితెచ్చుకోవడం అవుతుంది.

నేటికయినా స్థానిక పోలీసు రక్షక శాఖ అధికారులు, పుట్ పాత్ల విషయంలోను రోడ్డు, నియమముల విషయంలోను ప్రత్యేక శ్రద్ధ తీసికోవడం అవసరం. లేకపోతే అనేక మంది అమాయకులు దుర్మరణాలపాలవడం ఖాయమేకదా! ఈ విషయం అంధ్రదేశంలోని అన్ని ప్రాంతీయ రక్షక శాఖ అధికారులు గుర్తించి తక్షణ చర్యలు గైకొనవలసాడు ప్రమాదాలు తగ్గుతాయి.

ఇట్లు

నూతి వారాయణరావు

హైదరాబాద్

దుబ్బాకచేనేతసహకార సంఘం వార్షిక సభ

మెదక్, జూలై 1

ఇటీవల శ్రీ యస్. రామచంద్రారెడ్డి సమితి అధ్యక్షులు దుబ్బాకలో జరిగిన సహకార పరిశీలనపక్రరణ గావించారు.

మధ్యాహ్నం సంఘ సభ్యులు శ్రీ గజం నర్సయ్యగారి అధ్యక్షతన జరిగినది.

సభ సభను శ్రీ పడిక శివలింగం కార్యదర్శి సంఘ ఉపాధ్యక్షులు ప్రారంభిస్తూ సహకార పథకముల యొక్క ప్రాధాన్యం గూర్చి ఉపన్యసించారు. తదనంతరం శ్రీ యస్. రామచంద్రారెడ్డి సమితి అధ్యక్షులు). శ్రీ బోడ రామచంద్రం (అధ్యక్షులు చే. నే. సంఘం సిద్దిపేట), శ్రీ ఆర్. పెంటూన (జిల్లా ఆర్గనైజర్) శ్రీ బద్దు నర్సప్ప (కే.దా) సంఘ బోర్డు మెంబర్). శ్రీ టి. బాలరాజం (మా జి మే చే జర్) గారల ఉపన్యాసముల అనంతరం శ్రీ సి. రాజయ్య కార్యదర్శిగారు నివేదికను చదివి వినిపించి సభా ఆమోదము పొందిరి. మరియు 1964 - 65 సం॥ బ్యాలెన్స్ షీటు, వ్యాపార, లాభనష్టపట్టికలు సంఘ ఆకౌంటెంటు గారు చదివి వినిపించి సభా ఆమోదము పొందవలసినదిగా.

మాతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవముగా ఈ క్రింది విధముగా ఎన్నికయినారు:

అధ్యక్షులు: శ్రీ రాపల్లి నారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ అక్కల నారాయణ, కార్యదర్శి: శ్రీ సి. రాజయ్య, కోశాధికారి: శ్రీ రాయిని నారాయణ మెంబర్లు: శ్రీ శివరాత్రి రామయ్య, శ్రీ కారపు కృష్ణహరి. సభ్యులు: శ్రీయుతులు గంట్యాల ముత్తయ్య, పెద్దాల నారాయణ, గూడూరి నారాయణ, శ్రీ రాం సత్యయ్య తుమ్మ రాజమల్లయ్య.

కార్యదర్శి సి. రాజయ్యగారి ధన్యవాదములతో సభ ముగించవలయినది

దేవాలయ కమిటీ ఎన్నికలు

హైదరాబాదు, జూలై 1

ఇటీవల మండల్ కాంగ్రెస్ అధ్యక్షులుయగు శ్రీ యస్. దేవయ్యగారి అధ్యక్షతన 1966 67 చాదర్ ఘాట్ దర్బార్ మైసమ్మ దేవాలయ కమిటీ కయి ఎన్నుకొనబడినవారు

అధ్యక్షులు: శ్రీ సి. నరసింగరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పల్లె రాములు, కార్యదర్శి: శ్రీ బి ఆర్. చౌహాన్, ఉపకార్యదర్శి: శ్రీ ఎస్. రాజయ్య, కోశాధికారి: ఎ. గంగయ్య, హిందూ ధర్మ ప్రచారకులు: యం. యాదయ్య.

వీరుగాక మరిపదిమంది కార్యకర్తలు ఎన్నికైనారు శ్రీయుతులు ఎ. నరసింహ. వి. సత్యయ్య, బి. నుక్కదాసు, కె. లక్ష్మీనారాయణ, వి. దుర్గయ్య, కె. వెంకటరావు, బి. కృష్ణ, ఎ. బాలయ్య, బి. దుర్గయ్య, యస్ కిష్టవాధం.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

రామగుండం థర్మల్ పథకం (విస్తరణ)

టెండర్ నోటీస్

రామగుండంలో దిగువ సుదాహరించిన క్వార్టర్ల నిర్మాణాని 1-8-1966 సా॥ 3-0 గం॥ లోపు అందునట్లుగా చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ P.W.D./259, బెల్లాంపల్లి ఎదుట బైరాబాదు, హైదరాబాద్-4 కే నిర్ణీతఫారములలో సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	క్వార్టర్ల టైప్	సంఖ్య	స్టూడియోలు	ధరావతు	సెక్యూరిటీ డిపాజిట్ (ధరావతు కాకుండా టెండర్ ఫారము ఖరీదు	పూర్తి చేయవలసిన గడువు
1	ఎఫ్ టైప్ (మార్చబడినవి)	6	కె 2	రు. 2,700/-	రు. 10.20	6 నెలలు
2.	2 ఇ టైప్	12	,,	8,650/-	10-20	
3.	2 ఎఫ్ టైప్	12	,,	6,840/-	10-20	
4.	2 జి టైప్	24	,,	8 4 0/-	10-20	
5	2 హెచ్ టైప్	36	,,	7,750/-	10-20	

టెండర్లు 1 8 66 సా॥ 3-3 కు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంలో హాజరయ్యే టెండర్ దార్ల సమక్షంలో తెరవబడును.

నిర్ణీతఫారంలో టెండర్ షెడ్యూల్స్, స్పెసిఫికేషన్లు విడిగా ప్రాతపూర్వకమైన దరఖాస్తుపైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) రామగుండం థర్మల్ స్కీమ్ డిజైన్స్ డివిజన్ మిట్టి కాపాడ్ హైదరాబాద్-22 నుండి 7-7-66 నుండి 28-7-66 వరకు పనిదినాలలో పొందవచ్చును. దరఖాస్తు వెంట టెండర్ స్పెసిఫికేషన్ల ఖరీదుపైన పేర్కొన్న మొత్తమునకు మామిడి టెండింగ్ ఇంజనీర్ రామగుండం థర్మల్ స్కీమ్ రామగుండం కరీంనగర్ జిల్లా పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా పోస్టాఫీసులు లేక పరయిన షెడ్యూల్ బ్యాంకులపైన డిమాండ్ డ్రాఫ్టు జతపరుచవలెను. టెండర్ షెడ్యూల్ స్పెసిఫికేషన్ల కొరకు వంపే దరఖాస్తులవెంట పైన పేర్కొన్న డిమాండ్ డ్రాఫ్టు జతపరుచనియెడల దరఖాస్తు పరిశీలించబడదు. మరియార్డర్లు చెక్కులు అంగీకరించబడవు.

టెండర్ షెడ్యూల్, స్పెసిఫికేషన్లకై ఒక పర్యాయం చెల్లించిన పైకము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

(సం) కె. వి శ్రీనివాసరావు

చీఫ్ ఇంజనీర్ (సివిల్)

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్

వేడే చూడండి వేడే చూడండి:

ప్రతి థియేటరు ప్రతి ఆట ప్రేక్షకులచే క్రిక్కిరిసి పోవుచున్నది

వేలాది ప్రేక్షకులు వేనోళ్ళ పొగడుచున్నారు

ప్రేక్షకజీన్:

వేరా సాయ

(ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: రాజ్ ఖోస్లా

సంగీతం: మదన్ మోహన్

నా॥ సునీల్ దత్, సాధన, జగదీప్ రేఖి, కె.ఎన్. సింగ్, అన్వర్ హుసేన్, ధుమల్, ముక్రి, ప్రేమ్ చోప్రా.

ది ప్లాజా హైదరాబాద్ — నటరాజ్ నిజాంబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-00 3-15, 6-30, 9 30 — నేడు, రేపు 4 ఆటలు: 12.00 3-15, 6-30, 9-30

అడ్వాన్సు బుకింగ్:

రెండు థియేటర్లలో ఉ॥ 11-00 నుండి 1-00 గం॥ మధ్యలో

మరియు అప్సరా — వరంగల్

—ప్లాజా రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:

గుర్రాటు గొప్పే సాహస కృత్యాలు గల చిత్రం

నీలా ప్రొడక్షన్స్ వారి:

అడవి పిల్ల

(తెలుగు)

దర్శకత్వం: ఎం కృష్ణన్

రాహత్ - ముషీరాబాద్

షీష్ మహల్ - అమీర్ పేట్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6 00, 9-30

సత్యేకాకర్షణ

రాహత్ మహల్ లో రెండు రీళ్లు శ్రీశైల క్షేత్ర మహిమ చూపబడును

షీష్ మహల్ లో శ్రీ కనకదుర్గ మహిమ రెండురీళ్ల చిత్రం చూపబడును.

—పి. వి. వి. యస్. యస్. రిలీజ్

6వ సంయుక్త వారం

కుటుంబములకు వినోదమిచ్చే అత్యుత్తమగాథా చిత్రం....ప్రతిపాట ఒక హిట్.

జె. బి. ప్రొడక్షన్స్:

* దో బదన్ *

(ఈస్టుమన్ కలర్)

నా॥ ఆపావేశ్, మనోజ్ కుమార్, నిమ్మి, పాణ్, వాసి, మరి మోహన్ కృష్ణ, ధుమల్ మరియు మోహన్ చోటి.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా — సంగీతం: రవి — పాటలు: షకీల్

లిబర్టీ * ప్రకాష్ * ప్యారడైజ్

హైదరాబాద్ — హైదరాబాద్ — నిజాంబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—శ్రీ వినీ ఆర్ట్స్ రిలీజ్

Edited printed and published by S. Narothama Reddy M. A. for the Golkonda Publications, Ltd at Golkonda Printing Press, Hyderabad (A.P.)